Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 50] AMARAVATI, MONDAY, 16th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th December, 2019.

## L.A. BILL No. 50 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EXCISE ACT, 1968.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Excise (Second Amendment) Act, 2019. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Excise Act, 1968, (hereinafter referred to as the Principal Act), in section 34, for sub-clauses (1) and (2), the following shall be substituted, namely,- *Amendment of section 34.* *Act No. 17 of 1968.*

"(1) in case of an offence falling under clauses (a), (d), (e), (f), (h) and (i) with imprisonment for a term which shall not be less than six months but which may extend upto five years and with fine which shall not be less than rupees two lakhs for the first offence and which shall not be less than rupees five lakhs for the second offence; and

(2) In the case of an offence other than an offences falling under clauses (a), (d), (e), (f), (h) and (i) with imprisonment for a term which shall not be less than six months and which may extend upto one year and with fine which may extend upto rupees ten thousand.".

Amendment of section 36.

**3.** In the principal Act, in section 36,in sub-section (l),in clause (h),in sub-clause (i) at the end, after the words " one thousand rupees", the words "and in respect of holder of a bar license, the fine shall not be less than two times of the license fee" shall be added.

Amendment of section 37.

**4.** In the principal Act, in section 37,in clause (e),-

(i) in sub-clause (i) at the end, after the words "rupees thirty thousand", the words "and in respect of holder of a bar license, the fine shall not be less than two times of the license fee" shall be added.

(ii) in sub-clause (ii) at the end, after the words "rupees one lakh", the words " and in respect of holder of a bar license, the fine shall not be less than two times of the license fee" shall be added.

Amendment of section 47.

**5.** In the principal Act, in section 47, in sub-section (1), after the existing proviso, the following proviso shall be added, namely,-

" Provided further that in the case of an offence committed by the holder of a bar license for the first time, such offence may be compounded for a sum equal to two times of the license fee along with a warning. In the case of an offence committed for the second time by the Bar licensee, the bar license shall be cancelled.".

Amendment of section 60.

**6.** In the principal Act, in section 60, for sub-section(5), the following shall be substituted, namely,-

Central Act 2 of 1974.

"(5) Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973 no court shall grant any bail to any person accused of an offence under Clause (h) of Section 34 or Section 40-A or Section 50 or Section 50-A of this Act, unless the prosecuting officer is given an opportunity to oppose the application, and the court record reasons while granting the bail."

Substitution of section 60-A.

**7.** In the principal Act, for section 60-A, the following shall be substituted, namely, -

**"60-A.Non-bailable offences** :- The offences punishable under sub-clause (1) of Section 34 or Section 37 or Section 37-A shall be non-bailable and the provisions of the Code of Criminal Procedure, 1973 with respect to non-bailable offences shall apply to those offences.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government is committed to implement Prohibition in a phased manner. In order to secure the said objective, the Government have reduced the number of shops from 4380 to 3500 and granted exclusive privilege to Andhra Pradesh State Beverages Corporation Limited for establishment and functioning of retail outlets w.e.f.01.10.2019. The business hours of the retail outlets have been reduced, permit rooms done away with and maximum possession limit of intoxicants have been reduced. The prices of liquor products have been increased.

It is felt that the changed scenario may give scope for illegal sale of liquor, illicit distillation and circulation of non-duty paid and spurious liquor particularly in the far flung areas. Further, cross-border smuggling of liquor is also likely to take place. The existing penalties under the Andhra Pradesh Excise Act, 1968 are felt inadequate to deter the offenders from indulging in such crimes so as to pave the way to achieve the stated objective of implementing prohibition in a phased manner. Unless more stringent punishments are inflicted upon the culprits, crime will not come down. There is an imperative need to strengthen the existing laws by providing for more stringent penalties and making all such offences non-bailable.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Excise Act, 1968 suitably to enhance the penalties.

This Bill seeks to give effect to the above decisions.

**K.NARAYANA SWAMY**
**DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**K.NARAYANASWAMY**
**DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)**

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 50వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

34వ పరిచ్ఛేదమునకు సవరణ. 1968లో 17వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968 యొక్క 34వ పరిచ్ఛేదపు ఉప-ఖండములు (1) మరియు (2)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(1) ఖండములు (ఎ), (డి), (ఇ), (ఎఫ్), (హెచ్) మరియు (ఐ)ల క్రిందకు వచ్చే అపరాధము విషయములో ఆరు మాసములకు తక్కువగాని, అయితే ఐదు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో మరియు మొదటి అపరాధమునకు రెండు లక్షల రూపాయలకు తక్కువగాని మరియు రెండవ అపరాధమునకు ఐదు లక్షల రూపాయలకు తక్కువగాని జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను; మరియు

(2) ఖండములు (ఎ), (డి), (ఇ) (ఎఫ్), (హెచ్) మరియు (ఐ)ల క్రిందకురాని అపరాధముల విషయములో ఆరు మాసములకు తక్కువగాని మరియు ఒక సంవత్సరము వరకు విస్తరించగల కారాగారవాసముతోను మరియు పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.".

36వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (హెచ్) యందలి ఉప-ఖండము (i)లో చివర "ఒక వెయ్యి రూపాయలు" అను పదముల తరువాత "మరియు బార్ లైసెన్సుదారు విషయములో లైసెన్సు రుసుమునకు రెండు రెట్లుకు తక్కువగాని జరిమానాతో" అను పదములను చేర్చవలెను.

37వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 37వ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లో,-

(i) ఉప-ఖండము (i)లో చివర "రూపాయలు ముప్పై వేలు" అను పదముల తరువాత "మరియు బార్ లైసెన్సుదారు విషయములో లైసెన్సు రుసుముకు రెండు రెట్లుకు తక్కువగాని జరిమానాతో" అను పదములను చేర్చవలెను.

(ii) ఉప-ఖండము (ii)లో చివర "రూపాయలు ఒక లక్ష" అను పదముల తరువాత "మరియు బార్ లైసెన్సుదారు విషయములో లైసెన్సు రుసుమునకు రెండు రెట్లకు తక్కువగాని జరిమానాతో" అను పదములను చేర్చవలెను.

47వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 47వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ప్రస్తుతమున్న వినాయింపు తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాక, మొదటిసారి బార్ లైసెన్సుదారు చేసిన అపరాధము విషయములో, హెచ్చరికతో పాటు లైసెన్సు రుసుమునకు రెండు రెట్లుకు సమానమైన మొత్తముతో అట్టి అపరాధమును రాజీ చేసుకొనవచ్చును. బార్ లైసెన్సుదారు రెండవసారి జరిపిన అపరాధము విషయములో బార్ లైసెన్సును రద్దు చేయవలెను.".

60వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టము యొక్క 60వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

1974లోని 2వ కేంద్ర చట్టము.

"(5) క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని అభియోగము నెరపు అధికారికి వర్తింపును వ్యతిరేకించుటకు అవకాశము ఇచ్చిననే తప్ప, ఈ చట్టపు 34వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్) క్రింద లేదా 40-ఏ పరిచ్ఛేదము లేదా 50వ పరిచ్ఛేదము లేదా 50-ఏ పరిచ్ఛేదము క్రింద అపరాధమునకు నిందితుడైన ఏ వ్యక్తికెనను ఏ న్యాయస్థానముగాని ఎట్టి బెయిలును మంజూరు చేయరాదు. మరియు బెయిలును మంజూరు చేయునపుడు న్యాయస్థానము కారణములను రికార్డు చేయవలెను.".

60-ఏ పరిచ్ఛేదమును ఉంచుట.

7. ప్రధాన చట్టము యొక్క 60-ఏ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"60-ఏ. బెయిలు మంజూరు చేయబడదగని అపరాధములు:- 34వ పరిచ్ఛేదపు ఉప-ఖండము (1) క్రింద లేదా 37వ పరిచ్ఛేదము లేదా 37-ఏ క్రింద శిక్షించబడదగు అపరాధములు బెయిలు మంజూరు చేయబడదగినవికావు మరియు బెయిలు మంజూరు చేయబడదగని అపరాధముల విషయములో క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క నిబంధనలు ఆ అపరాధములకు వర్తించవలెను.".

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K.NARAYANA SWAMY**
**DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

## ఉద్దేశాలు-కారణాలు

ప్రభుత్వము మద్యనిషేధమును దశలవారీగా అమలుచేయడానికి కృతనిశ్చయముతో ఉన్నది. సదరు లక్ష్యమును సాధించేందుకు ప్రభుత్వము దుకాణముల సంఖ్యను 4,380ల నుండి 3,500లకు తగ్గించింది మరియు 01-10-2019 తేదీ నుండి రిటైల్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిని నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ప్రత్యేకమైన విశేషాధికారములను మంజూరు చేసింది. ఈ రిటైలు విక్రయ కేంద్రాల పనివేళలను కూడా తగ్గించింది. పర్మిట్ గదులను దూరంగా ఉంచడం జరిగింది. దీనికి తోడు మత్తు కలిగించే పదార్థాల వాడకాన్ని తగ్గించడం జరిగింది. మద్యము ఉత్పత్తుల ధరలను పెంచడం జరిగింది.

మారిన పరిస్థితులలో ముఖ్యముగా మారుమూల ప్రాంతాలలో అక్రమ మద్యము అమ్మకములు, అక్రమ మద్యము తయారీ మరియు సుంకము చెల్లించని అమ్మకాలు మరియు కల్తీ మద్యము విక్రయాలు పెరగడానికి ఆస్కారము ఏర్పడగలదు. అంతేకాక, సరిహద్దులలో జరిగే మద్యము దొంగ రవాణా కూడా చోటు చేసుకోగలదు. నిషేధాన్ని దశలవారీగా అమలుచేసే లక్ష్య సాధనకు, అట్టి నేరగాళ్లను అణచివేయడానికి ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968లో ప్రస్తుతమున్న పెనాల్టీలు తగినంతగా లేవని భావించడమైనది. నేరస్థులపై మరింత కఠినతరమైన శిక్షలు విధిస్తేనే గాని అపరాధములు తగ్గు ముఖము పట్టవు. మరింత కఠినతరమైన పెనాల్టీలను ప్రస్తుతమున్న శాసనములలో పొందుపరచవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. మరియు అట్టి అపరాధములన్నియు బెయిలు మంజూరు చేయబడదగనవిగా చేయడం కూడా ఎంతో అవసరం.

తదనుసారంగా పెనాల్టీలను తగురీతిగా అధికం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968ని సవరించడానికి నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుచేయడానికి ఉద్దేశిస్తున్నది.

కె. నారాయణస్వామి

ఉప ముఖ్యమంత్రి

అబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), అందులో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు, ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అందుచేత, ఆ విధముగా జారీచేయబడిన అధిసూచన ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశించినవే వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయసదనముల సమావేశములందు ప్రవేశపెట్టబడవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడియుండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణ స్వభావం కలిగివుండి, ప్రక్రియాపరమైన విషయములకు ఉద్దేశించినవే.

కె. నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె. నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
అబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జ్).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.